వైఎస్ఆర్
కడప
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 09 మే 2026

## మంత్రో చ్చరనల మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ట..



సుండుపల్లె,మే 08,ప్రభాతవార్త:
మండల పరిధిలోని శివాలయ ప్రాంగణంలో వీరుపాక్షస్వామి ఆలయంలోశుక్రవారం మంగళవాయిద్యాలు,మంత్రోచరణల మధ్య కాత్యాయని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వైభవంగా చేశామని ఆలయ అర్చక పూజారి హరికృష్ణ అయ్యర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మవారి నూతన విగ్రహాన్ని శుద్ధి చేసి పంచామృతాలతో అభిషేక పూజలు చేశామన్నారు.అనంతరం శివాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి నూతన పట్టువస్త్రాలతో, వివిధ రకాల పూలమాలలతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చి భక్తులకు అర్చనలు చేశారు. మాజీ జడ్పిటిసి ఎర్రపురెడ్డి .జయమ్మ సహకారంతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, పూజలు, భక్తులకు అన్న ప్రసాదం పంపిణి చేశారు.అలాగే ప్రతిష్టా హోమం నిర్వహించారు.



అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరుగుతున్న రెండవ రోజు సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ నచికేతన్

# భూసమస్యలను పరిష్కరించేందుకే వన్ మంత్, వన్ విలేజ్

### వన్ మంత్, వన్ విలేజ్ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్

రాజంపేట, మే 8 ప్రభాతవార్త
ప్రజా సమస్యలు, ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూసమస్యలను పరిష్కరించేందుకే వన్ మంత్, వన్ విలేజ్ కార్యక్రమం రూపొందించినట్లు రాజంపేట భావన పేర్కొన్నారు. శనివారం సానిపాయి గ్రామంలో సబ్ కలెక్టర్ భావన పర్యటించారు. గ్రామ సభ నిర్వహించారు. సబ్ కలెక్టర్ తో పాటు తహసిల్దార్ ఖాజాబి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ రైతులు జాయింట్ ఖాతాలో ఉంటే రైతులు సంబంధించిన పట్టా పత్రాలతో ఉచితంగా జాయింట్ ఖాతా నుంచి తొలగిస్తామని తెలిపారు.అలాగే కుటుంబ యాజమాని పేరుతో భూమి కలిగి ఉండి వారు చనిపోతే ఫ్యామిలీ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ ఆధారాలతో ఎటువంటి ప్రభుత్వ రుసుము లేకుండా ఉచితంగా ముటేషన్ చేయిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కో క్లస్టర్ ఇన్చార్జ్ రమేష్ బాబు మాట్లాడుతూ సానిపాయ గ్రామంలో రీ సర్వే వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ,మా గ్రామానికి గ్రామ సర్వేయర్ కూడా లేరని రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కూటమి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్లి సొసైటీ డైరెక్టర్ మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు జయరాం యాదవ్ జనసేన మండల కన్వీనర్ గుగ్గిళ్ళ వెంకటేష్,చలపతి నాయుడు, లక్ష్మణ రాజు, తదితరులు కూటమి నాయికులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ భావనకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

### బద్వేల్‌లో రూ.36 కోట్లతో

## మురుగు నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు చర్యలు



బద్వేలు ,మే 8, ప్రభాతవార్త
పట్టణ పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.36 కోట్ల వ్యయంతో మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత ఎస్టీపీ ప్లాంట్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాల ఎంపిక కోసం అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు. పరిశీలనలో బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కావ్య, అసిస్టెంట్ ఇంజనీర్ దీప్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతిపాదిత ప్రాంతాల సాంకేతిక అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, మురుగు నీటి ప్రవాహ మార్గాలు, భవిష్యత్ అవసరాలను పరిశీలించారు. ప్రాజెక్టును త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

## సమతుల్య ఎరువులు వినియోగంపై రైతులకు అవగాహన






మైదుకూరు, మే 08, ప్రభాతవార్త:
వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ పరిధిలోని కెవికె వనిపెంటలో వివిధ పంటల్లో సమతుల్య ఎరువుల వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం యొక్క ప్రాముఖ్యత వివరించారు. ముఖ్యంగా, యూరియా, డి ఏ పి, వంటి రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. నేలలో సేంద్రీయ కార్బన్ స్థాయిని పెంచి, సూక్ష్మజీవుల సంఖ్యను అభివృద్ధి చేయడం కోసం గ్రీన్ మెన్యూరింగ్, వర్మి కంపోస్టింగ్ పంట అవశేషాల నిర్వహణ వంటి పద్ధతులను వివరించారు. అదేవిధంగా సరైన సమయంలో, సరైన మోతాదులో ఎరువులను వినియోగించే విధానాన్ని తెలియజేశారు. నేల పరీక్షల, ప్రాముఖ్యత మరియు నేల పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించే విధానం పై రైతులకు సూచనలు అందించారు. సమగ్ర పోషక నిర్వహణ పద్ధతుల ద్వారా నేల పోషక స్థాయిని మెరుగుపరిచే మార్గాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి, డాక్టర్ టీ. విజయనిర్మల శాస్త్రవేత్త (వెటర్నరీ సైన్స్), డాక్టర్ బి. ఎస్. కాంతి శ్రీ శాస్త్రవేత్త (హోమ్ సైన్స్), శాస్త్రవేత్తలతో పాటు పెద్ద ఎత్తున రైతులు మహిళలు పాల్గొన్నారు.

### అమ్మవారికి ప్రత్యేక

## పూజలు హోమాలు



సుండుపల్లి,మే 08,ప్రభాతవార్త:
మండల పరిధిలోని కంచిపాటి వాండ్ల పల్లెలో వెలసిన ఉన్న నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించామని గ్రామస్తులు తెలిపారు. నాగదేవత విగ్రహం గ్రామ సమీపంలో బయటపడడంతో గ్రామస్తులు అమ్మవారికి గుడి కట్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొక్కుబడులలో భాగంగా ఆ గ్రామానికి చెందిన కంచిపాటి నారాయణరాజు కుమారుడు ఆనందరాజు ఎన్ఆర్ఐ అమ్మవారికి నూతన రాతి విగ్రహాన్ని 50 వేల రూపాయల నిధులతో ఏర్పాటు చేసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఆకేపాడుకు చెందిన భాను స్వామి కుమారుడు యోగేంద్ర స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక కలశ పూజలు అభిషేకాలు నిర్వహించి మేళ తాళాలు డప్పు వాయిద్యాల మధ్య బాణాసంచా కాలుస్తూ అమ్మవారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం అల్పాహారంతో పాటు అన్నదాన సంతర్పణ నిర్వహించారు.

### ఏపీ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో పేద ముస్లిం విద్యార్థులకు

# ఉచిత కార్పోరేట్ విద్య



ప్రొద్దుటూరు మే 8 ప్రభాతవార్త
ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో తాలీం ఏ హునర్‌తో పేద ముస్లిం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ కార్పోరేట్ ఇంటర్మీడియట్ విద్య ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తోందని ఏపీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షేక్ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ వి.ఎస్.ముక్తియార్ లు తెలిపారు. శుక్రవారం స్థానిక ముక్తియార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ సమూల మార్పులు తీసుకుని వచ్చారని, ఈ నేపథ్యంలో వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ఆధ్వర్యంలో మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్, ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, ప్రభుత్వ సలహాదారు షరీఫ్ కలిసి తాలీం ఏ హునర్ ను తీసుకుని వచ్చారని, దీనికి ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి ఆమోదం తెలిపారని వివరించారు. ఈ టాలెంట్ టెస్ట్ కు 10వ తరగతి స్టేట్ సిలబస్ అయితే 450, ఆ పైన మార్కులకు పైన, సిబిఎస్ఈలో 75 శాతం మార్కులు సాధించిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన ముస్లిం విద్యార్థిని, విద్యార్థులు తెల్ల రేషన్ కార్డు కలిగి వుంటే ఈనెల 12 వ తేదీ వరకు https://apwaqfboard.el91.com/RE వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 250 మంది విద్యార్థిని విద్యార్థులకు అవకాశం వుందన్నారు. పేద ముస్లిం విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనేదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అన్నారు. 10వ తరగతి మ్యాథ్స్, ఫిజిక్స్, నాచ్యురల్ సైన్స్ నుండి ఓఎంఆర్ షీట్ ద్వారా 75 మార్కులకు 17వ తేదీ జిల్లా కేంద్రాలలో పరీక్ష జరుగుతుందని వివరించారు. కావున అర్హత కలిగిన ముస్లిం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబయ్య, టిడిపి నాయకులు ఖలీల్, అయూబ్ ఖాన్, జనసేన నాయకులు జిలానీ బాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం అంశాలపై దిశానిర్దేశం





కడప, మే 08 ప్రభాతవార్త :
జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏడు స్థాయి సంఘాలకు సంబంధించిన సమావేశాలను జిల్లా పరిషత్ చైర్మన్ రామగోవింద రెడ్డి, వైస్ చైర్మన్లు పిట్టు బాలయ్య మరియు జేష్టాది శారద, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణాధికారి (సీఈఓ) సి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశాలలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అధికారులకు, ప్రజా ప్రతినిధులు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, గృహ నిర్మాణం, గ్రామీణ రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సరఫరా, సాంఘిక సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుద్ధం మరియు మురుగునీటి పారుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశాలకు వైఎస్సార్ కడప మరియు అన్నమయ్య జిల్లాలకు చెందిన జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు మరియు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు హాజరయ్యారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సమర్పించగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సమన్వయంతో పని చేయాలని ప్రజాప్రతినిధులు సూచించారు. అలాగే జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరే విధంగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశాలకు సీపీఓ, ఎస్ఈ (పీఆర్), ఎస్ఈ (ఆర్‌డబ్ల్యూఎస్), ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులు, డీడీ మైన్స్ అండ్ జియాలజీ, ఆడిట్ అధికారి, పీడీడీఆర్‌డీఏ, పీడీడీడబ్ల్యూఎంఏ, సీఈఓ సెట్‌ప్, పీడీ (హౌసింగ్), జీఎం (డీఐసీ), డీఈఓ, డీడీ (వయోజన విద్య), వైద్య ఆరోగ్య శాఖ, ఆయుష్ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పుల్లయ్యస్వామి తిరునాళ్ల

పెండ్లిమర్రి, మే 8, ప్రభాతవార్త:
పెండ్లిమర్రిలో వెలసిన పుల్లయ్య స్వామి తిరునాల్ల శుక్రవారం వైభవంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా వచ్చి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### హనుమాన్ జయంతి ఏర్పాట్ల పరిశీలిలన

వేంపల్లి:మే 08 ప్రభాతవార్త
ఈ నెల 10,11,12,13 తేది ల లో జరగనున్న హనుమాన్ జయంతి సందర్భంగా దేవదాయ చైర్మన్ రమణ పరిశీలించారు, శుక్రవారం సాయంత్రం స్థానిక బజార్‌లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో చేపట్టావుతున్న ఏర్పాట్లును అయన పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.



## తమిళనాడు గవర్నర్ వైఖరి రాజ్యాంగ విరుద్ధం

వేంపల్లి, మే: 08 ప్రభాతవార్త



తమిళనాడు ఇన్చార్జి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ వైఖరి అప్రజా స్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం, అనైతికమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమిళనాడు గవర్నర్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారని,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బల నిరూపణ కావాల్సింది అసెంబ్లీలో. గవర్నర్ బంగ్లాలో కాదు అని ధ్వజమెత్తారు. రాజ్యాంగంలో 164 అధికరణ ప్రకారంగా నైనా, గతంలో జరిగిన అనేక సందర్భాల పరంగా నైనా, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారంగా నైనా, సర్కారియా కమిషన్ తదితర కమిషన్ల నివేదికల ప్రకారంగా నైనా శాసనసభలో ఏకైక అతిపెద్ద పార్టీ నాయకుడైన విజయ్‌ను గవర్నర్ ముఖ్యమంత్రిగా ఆహ్వానించి శాసనసభ విశ్వాసం చూరగొనే అవకాశం ఇవ్వాలని తులసి రెడ్డి అన్నారు. 2013లో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో, 2018లో కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో, 2019లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 1996లో లోక్సభ ఎన్నికల్లో ఏకైక అతి పెద్ద పార్టీ నాయకులను మొట్టమొదట ఆహ్వానించడం జరిగింది అని తులసి రెడ్డి గుర్తు చేశారు. బిజెపి నాయకులు కక్కుర్తి రాజకీయాలకు పాల్పడం అత్యంత దురదృష్టకరమని తులసి రెడ్డి అన్నారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని, అసెంబ్లీలో బల నిరూపణకు అవకాశం ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జగన్ రాజు

రాజంపేట, మే8 ప్రభాతవార్త
ప్రజలకుమౌలిక అవసరాల్లో త్రాగునీరు అత్యంత ముఖ్యమని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట పట్టణం ముకుందార, గడ్డ వీధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పర్యటించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నూతన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో స్వచ్ఛమైన నీటి కొరత ఉందని గుర్తించి ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. ప్రజలు ఈ నీటి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇటీవల "చమర్తి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ" వీధి బాటలో ఉన్న చమర్తి దృష్టికి ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న నీటి సమస్యను తీసుకురాగా తక్షణమే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీం, ప్రముగ డాక్టర్ నవీన్ కుమార్, బూత్ కన్వీనర్లు ఎద్దులపల్లి బాలాజీ నాయుడు, మన్నూరు పీర్ భాష,యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ,నాగ ముని ఆచారి,శంకరాచారి, కేశవ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఉచిత మినరల్ వాటర్ బిందెతో ఇస్తున్న జగన్మోహన్ రాజు

## అగ్నిప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరం

వేంపల్లె, మే: 08 ప్రభాతవార్త
ఫైర్ సేఫ్టీ వీక్‌లో భాగంగా వేంపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం స్థానిక పట్టణంలోని శ్రీ మోని బాబా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జ్ అగ్నిమాపక కేంద్రాధికారి బి. హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గృహాలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో నిర్లక్ష్యం వహిస్తే భారీ అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఇంచార్జ్అగ్నిమాపక కేంద్రాధికారి బి. హరిబాబు తెలిపారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో అగ్నిమాపక పరికరాల వినియోగ విధానం, మంటలను అదుపులోకి తీసుకొచ్చే పద్ధతులను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది మహమ్మద్ రఫీ, సురేంద్ర రెడ్డి, సంజీవరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి తో పాటు ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి

పెండ్లిమర్రి, మే 8, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలం మొయిళ్ల కాలువ గ్రామం సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామిని శుక్రవారం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి దర్శించుకుని పూజలు వైభవంగా నిర్వహించారు. పూలమాలతో శాలువాలతో ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. శ్రీ వేంకటేశ్వర కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంగళవాయిద్యాలతో ఘనంగా జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## తమ భూములు కోనుగోలు చేసి న్యాయం చేయండి

యర్రగుంట్ల మే 8 ప్రభాతవార్త:



యర్రగుంట్ల మండల పరిధిలోగల సుంకేసుల గ్రామంలో స్థానిక రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు సిమెంట్ యాజమాన్యం పూర్తిగా తమ భూములను కనుగోలు చేసి నష్టపరిహారాన్ని చెల్లించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ ఆందోళనకు చేపట్టారు. ఘటన స్థలానికి చేరుకున్న యర్రగుంట్ల ఎమ్మార్వో అమరేశ్వరి, సీఐ విశ్వనాథ్ రెడ్డి పరిశ్రమ యజమాన్యం మేనేజర్ భార్గవ్ రెడ్డితో మాట్లాడారు. రైతులకు మద్దతుగా యర్రగుంట్ల ఎన్డీఏ కూటమి మండల ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి రైతులకు మద్దతుగా నిలిచారు.

## ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



పులివెందుల, మే 8 , ప్రభాత వార్త :

స్థానిక వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో గత 40 రోజులుగా కొనసాగుతున్న వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ యువత, క్రికెట్ అభిమానుల కేరింతల మధ్య శుక్రవారం ఘనంగా ముగిసింది.పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి సహాయ సహకారాలతో మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, నిరంజన్ రెడ్డి స్పాన్సర్‌షిప్‌తో ఈ టోర్నమెంట్ నిర్వహించబడింది.ఫైనల్ మ్యాచ్‌లో సాయి గణేష్ ఎలెవెన్స్ జట్టు, పోలీస్ ఎలెవెన్స్ జట్టుతో తలపడగా అద్భుత ప్రదర్శన కనబరిచిన సాయి గణేష్ ఎలెవెన్స్ విజేతగా నిలిచింది. పోలీస్ ఎలెవెన్స్ రన్నరప్‌గా నిలవగా, భాకరాపురం టీమ్, నాయక్ టీమ్‌లు తదుపరి స్థానాలు దక్కించుకున్నాయి.టోర్నమెంట్‌లో విజయం సాధించిన క్రీడాకారులకు మున్సిపల్ ఇన్‌చార్జ్ వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఇటువంటి క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు శ్రావణ్ రెడ్డి, ఖాదర్, గిరి, శేషు, సతీష్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## యూజీడీ, తాగునీటి సమస్యకు పరిష్కారం



పులివెందుల మే 8 , ప్రభాత వార్త :

పులివెందుల పట్టణంలోని స్థానిక కడప రోడ్డులో కొంతకాలంగా నెలకొన్న యూజీడీ లీకేజీ మరియు తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానికులు మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ని, మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ని కలిసి తమ సమస్యను వివరించారు. స్థానికుల విన్నపానికి వెంటనే స్పందించిన వైఎస్ మనోహర్ రెడ్డి , వల్లెపు వరప్రసాద్ సమస్య తీవ్రతను గుర్తించి మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వారి చొరవతో సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి యూజీడీ లీకేజీని సరిచేసి, తాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించారు.సమస్య త్వరితగతిన పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వైఎస్ మనోహర్ రెడ్డి కి, వల్లెపు వరప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ముందుండి స్పందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

## సీసీ రోడ్డు కోసం నివాసితుల వినతి



పులివెందుల, మే 8,ప్రభాత వార్త :

పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న చందమామ దాబా వెనుక వైపున గల హనుమాన్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక నివాసితులు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మునికుమార్, ఏఈ రాజేష్ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇప్పటికే అండర్ డ్రైనేజ్ పనులు పూర్తయ్యాయని, ఇంకా వాటర్ లైన్ మరియు సీసీ రోడ్డు పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రాలు అందజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మునికుమార్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి నివేదికలు పంపించి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని, త్వరితగతిన రోడ్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, హనుమాన్ నగర్ నివాసితులు పాల్గొన్నారు.

## గంగమ్మ చింతల ఆలయంలో భారీ చోరీ

### హుండీ పగలగొట్టి

### రూ.7 లక్షల విలువైన నగదు, వెండి అపహరణ

పులివెందుల మే 8 ప్రభాతవార్త :

పులివెందుల మండల పరిధిలోని ఆర్. తుమ్మలపల్లె సమీపంలో ఉన్న ప్రసిద్ధ గంగమ్మ చింతల ఆలయంలో గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీని పగలగొట్టి అందులో ఉన్న నగదు, వెండి వస్తువులను దొంగలించుకెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆలయ అర్చకులు తెలిపిన వివరాల ప్రకారం, భక్తులు అమ్మవారికి సమర్పించిన సుమారు రెండున్నర కిలోల వెండి వస్తువులు, నగదు దుండగులు అపహరించారు. వీటి మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. చోరీకి గురైన వస్తువుల్లో అమ్మవారి వెండి కిరీటం, త్రిశూలం, భక్తులు మొక్కుబడిగా సమర్పించిన సుమారు 50 జతల వెండి కళ్ళు కోరలు కూడా ఉన్నట్లు తెలిపారు. ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు హుండీ పగిలి ఉండటాన్ని గమనించి వెంటనే స్థానికులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఆలయంలో చోరీ జరగడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిందితులను త్వరగా పట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రోటరీ హాస్పిటల్ ఆప్తమాలజిస్ట్ షబ్బీర్ సేవలు మరువలేనివి

ప్రొద్దుటూరు అర్బన్, మే 8, ప్రభాత వార్త:



శుక్రవారం రోటరీ ఐ హాస్పిటల్ లో ఆప్తమాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ షబ్బీర్ సౌదీ అరేబియా నందు ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో రోటరీ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభను ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రోటరీ సర్వీస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎంవీఎన్ ప్రభు మాట్లాడుతూ షబ్బీర్ సేవలు కొనియాడదగినవని అందరిలోనూ మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మరియు రోటరీ సర్వీస్ ట్రస్ట్ మెంబర్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఏ ఉద్యోగి అయిన తాను చేపట్టిన ఉద్యోగము వృత్తి పట్ల గౌరవము అంకితభావము కలిగి పని చేసినప్పుడే ఆ ఉద్యోగి తన వృత్తిలో రాణిస్తాడని పదగురిచేత మన్ననలను పొందుతాడని అందరితోనూ స్నేహపూర్వకంగా మెలుగుతాడని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాడని ఆ కోవకు చెందిన వ్యక్తి మన రోటరీ ఐ హాస్పిటల్ లో ఆప్తమాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తూ అందరివాడుగా అందరికీ తలలోని నాలుకల హాస్పిటల్ సిబ్బంది పేషెంట్లు మరియు రోటరీ సర్వీస్ ట్రస్ట్ మరియు రోటరీ క్లబ్ సభ్యులందరి చేత మన్ననలు పొందినాడని ఇలాగే సౌదీ అరేబియాలో కూడా ల్యాబ్ టెక్నీషియన్ గా విశిష్టమైన సేవలు అందించి అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని షేక్ షబ్బీర్ కు శుభాకాంక్షలు తోటి అభినందనలు తెలియజేశారు. రోటరీ సర్వీస్ ట్రస్ట్ కార్యదర్శి బి జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ షేక్ షబ్బీర్ ఆరు సంవత్సరాల పాటు రోటరీ ఐ హాస్పిటల్ లో అన్ని విభాగాలలో చేసిన సేవలు మరువలేమని ఇటువంటి ఉత్తమ సేవా గణము కలిగిన ఉద్యోగులు భావితరాలకు ఆదర్శనీయమని తెలియజేశారు. షేక్ షబ్బీర్ మాట్లాడుతూ ఈ రోటరీ ద్వారా నేను చాలా నేర్చుకున్నాను అని రోటరీ పెద్దలందరూ నన్ను చక్కగా విధులు నిర్వహించే అవకాశం కల్పించాలని జీవితంలో నేను రోటరీని మరిచిపోనని నేను కుటుంబ సమస్యలతో ఉన్నప్పుడు రోటరీ నాకు అండగా నిలిచి సహకరించినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సర్వీస్ ట్రస్ట్ ప్రతినిధులు తిరుమల బాల సూర్యారావు, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, కమ్మర మల్లికార్జున రోటరీ ఐ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వశిష్ట నరసింహారెడ్డి డాక్టర్ హర్షిత సిబ్బంది రియాజ్ రమణ అరుణ పుష్ప గురుదేవి తదితరులు పాల్గొన్నారు

# రక్తహీనత లేని సమాజాన్ని స్థాపిద్దాం

### డిప్యూటీ హెచ్ ఈ. ఓ.మహమ్మద్ రఫీ

వాల్మీకిపురం మే 8 ప్రభాతవార్త:

రక్తహీనత (అనీమియా )లేని సమాజాన్ని నిర్మిద్దామని సి.డి.పి. ఓ భారతి మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు.మండలం లోని చింతపర్తి పి.హెచ్.సి కేంద్రంలో పాఠశాల లో కిషోరీ వికాసం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా మూడవ సెషన్ లో భాగంగా రక్తహీనత పై కిషోర బాలికల కు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుచు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, జనాభా లో 56 శాతం మంది రక్తహీనత తో బాధ పడుచున్నారని, ముక్యంగా కిషోర బాలికలు జనాభా లో 21 ఉన్నారని రక్తహీనత ఒక ప్రజా ఆరోగ్య సమస్య గా పరిగణలోకి తీసుకుని నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం 2015 లో ప్రారంభించబడింది ప్రతి సంవత్సరం రెండు రౌండ్ల ద్వారా ఆగష్టు మరియు ఫిబ్రవరి నెలలలో కోట్లాది మంది పిల్లలకు ఒకే రోజు అమలు చేయబడిన అతిపెద్ద ప్రజా కార్యక్రమాలలో ఇది ఒకటి.పిల్లలలో వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం, వండని, కలుషితమైన ఆహారం అధిక స్వీట్లు జంక్ ఫుడ్ వినియోగం వంటి వివిధ కారణాల వల్ల నులిపురుగులు శరీరంకి ప్రవేశిస్తాయి. నులి పురుగుల వల్ల విరేచనాలు, వికారం లేదా వాంతులు, ఉబ్బరం అలసట, బరువు తగ్గడం,కడుపు నొప్పి వంటి ముక్యంగా రక్తహీనత లక్షణాలు కన్పిస్తాయి. అనీమియా వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఇబ్బంది ఏర్పడుతుంది. బాలికల లో రుతుస్రావ సమస్యలు వస్తాయి. హార్మోన్ సమతుల్యత లోపించి పి.సి.ఓ.డి. వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు.పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించమని చెప్పాలి. ఐరెన్ అధికంగా కల ఆహారం, ఆకుకూరలు, కాయగూరలు, రాగి జావ, సంగటి, ఎండు ద్రాక్షా, ఖర్జురాలు నిత్యం తీసుకోవాలి. అదే విధంగా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి అన్నారు. హెచ్. ఐ.వి. ఎయిడ్స్, టి.బి. వ్యాధులు పై కూడా అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. భారతి, డిప్యూటీ హెచ్.ఈ.ఓ. మహమ్మద్ రఫీ, టి.బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, పర్యవేక్షకులు భానుబి,ఏ.ఎన్.ఎమ్. హృదఈశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వలిసాబ్ ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆర్. ఎస్. ఎస్ వాలంటీర్ మోనిక తల్లులు, కిషోర బాల, బాలికలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## పీలేరు నియోజకవర్గ ఆలయాల అభివృద్ధికి రూ.6.78 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే నల్లారి చొరవకు దేవాదాయశాఖ కృతజ్ఞతలు

కలికిరి, మే 8, ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గంలోని ప్రాచీన ఆలయాల పునరుద్దరణకు సర్వ శ్రేయోనిధుల నుంచి రూ.6,78,50,000 నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరుకు విశేష కృషి చేసిన పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని నగిరిపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పీలేరు నియోజకవర్గ దేవాదాయశాఖ ఈవో మంజుల ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధుల వివరాలు.. పీలేరు మండలం దొడ్డిపల్లి శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం : రూ.63,50లక్షలు, అన్నంగివారిపల్లి : శ్రీ మాతమ్మ ఆలయం - రూ.75లక్షలు, వాయల్పాడు మండలం చింతపర్తి : గుంటివీర గంగమ్మ ఆలయం రూ.కోటి, శ్రీ సోమేశ్వరస్వామి ఆలయం రూ.కోటి, గుర్రంకొండ మండలం చెర్లోపల్లి : రెడ్డమ్మ దేవత ఆలయం - రూ.2.20కోట్లు, కలికిరి మండలం గుండ్లూరు : శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం రూ.1.20కోట్లు మంజూరయ్యాయి. ఈవో మంజుల మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సర్వ శ్రేయోనిధుల నుంచి భారీగా నిధులు మంజూరు చేయించారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఆలయాలు ఇప్పుడు నూతన శోభ సంతరించుకోనున్నాయి.



ఇది భక్తులకు శుభవార్త. ఎమ్మెల్యే కృషివల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలిచే ఆలయాల అభివృద్ధి మనందరి బాధ్యత. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వాకుల అరెస్ట్ రూ.57250 స్వాధీనం

చిన్నమండెం మే 8 ప్రభాత వార్త:

మండలంలో భారీ ఎత్తున క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు గురువారం రాత్రి దాడి చేసి 5 మందిలో నలుగురు ని చిన్నమండెం బస్టాండ్‌లో భవాని బేకరీలో అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి 57250 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి నట్లు ఎస్ ఐ సుధాకర్,సంబేపల్లి ఎస్ ఐ రవికుమార్ తెలిపారు.అలాగే 5 సెల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వ్యక్తిని కూడా అరెస్ట్ చేస్తామని చెప్పారు.వీరిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో సంబేపల్లి చిన్నమండెం పోలీసులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిర్వహణలో వైఫల్యం.. బీసీలపై వివక్ష

బీసీ జనాభాను తేల్చని ప్రభుత్వం...
ఎన్నికల నిర్వహణ పైనా లేని స్పష్టత.
పీలేరు నియోజకవర్గ "సమాచార హక్కు చట్టం" అధ్యక్షులు
మద్దిరాళ్ళ మల్లికార్జున.

పీలేరు మే 8 ప్రభాతవార్త :



ఏప్రిల్ 2వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వంతో సెప్టెంబర్ నెలలోనే సంప్రదించిందన్నారు . రానున్న ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ... స్థానిక సంస్థల ఎన్ని కల నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలని కోరిందన్నారు . అయినా కూటమి ప్రభుత్వం కావాలనే ఈ అంశాన్ని తొక్కిపెట్టిందన్నారు . బీసీ జనాభాను తేల్చకుండా, రిజర్వేషన్లను ఖరారు చేయకుండా కాలయాపన చేస్తూ... గ్రామాల్లో కూటమి సర్కార్ పార్టీ నేతలు దోచుకోవడానికి వీలుగా స్పెషల్ ఆఫీసర్ల పాలనను పొడిగిస్తోందని పేర్కొన్నారు.

## కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్‌లో ఆరోగ్య అవగాహన



లక్కిరెడ్డిపల్లి మే 08 ప్రభాతవార్త

మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని లక్కిరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్ నిర్వహించారు 11 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలబాలికలకు ఆరోగ్యం, సామాజిక అంశాలపై అవగాహన కల్పించే కల్పించడం జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ దాది బి పేర్కొన్నారు ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ దాది బి మాట్లాడుతూ, మే 1 నుంచి జూన్ 10 వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం ఈ సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బాలికల్లో రక్తహీనత సమస్యపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఐరన్, విటమిన్ల లోపం వల్ల అనీమియా సమస్య వస్తుందని, అలసట, నీరసం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ఆకుకూరలు, గుడ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించారు. చిన్న వయస్సులో పెళ్లిళ్ల చేయకుండా పిల్లలకు ఉన్నత విద్య అందించి భవిష్యత్తును మెరుగుపరచాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కార్యకర్త కిషోర బాలబాలికలు, వారి తల్లులు పాల్గొన్నారు.

## కానగూడూరులో రెవెన్యూ సదస్సు



దువ్వూరు, మే 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానాగూడూరు గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నువ్వు సమస్యల పరిష్కారానికి గాను రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు, భూ యజమానుల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఎక్కువగా రీ సర్వేలో సమస్యలు, సరిహద్దు తగాదాలు వంటి వాటిపై వినతిపత్రాలు అందజేశారు. వీటిని మూడు వారాల్లోగా పరిష్కరిస్తామని తహసిల్దార్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గాను ఈ కార్యక్రమం చేపట్టిందని, దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఆర్ఐ జాన్సన్, సర్వేయర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## మహానాడు కమిటీలో డాక్టర్ రాజశేఖర్‌కు చోటు

బద్వేల్ అర్బన్, మే 8, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీల్లో బద్వేల్‌కు ప్రాధాన్యత లభించింది. ఈ నెల 26 నుంచి 28 వరకు నెల్లూరు జిల్లాలో జరగనున్న మహానాడు సభ కోసం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యవేక్షణలో వివిధ కమిటీలను నియమించారు. ఈ క్రమంలో రక్తదానం, మెడికల్ క్యాంప్ కమిటీ సభ్యుడిగా బద్వేల్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్‌ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. కడప జిల్లా నుంచి కేవలం ఐదుగురికి మాత్రమే మహానాడు కమిటీల్లో అవకాశం లభించగా, అందులో బద్వేల్ నుంచి డాక్టర్ రాజశేఖర్ ఎంపిక కావడం విశేషంగా మారింది. గతంలో అనంతపురం, కర్నూలులో జరిగిన టీడీపీ కార్యక్రమాల్లో ఆయన వైద్య సేవలు అందించినట్లు పార్టీ నాయకులు గుర్తుచేశారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ రాజశేఖర్, మహానాడు కార్యక్రమంలో సమర్థవంతంగా వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఈ నియామకంపై బద్వేల్ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



బద్వేలు ,మే 8, ప్రభాతవార్త

పట్టణంలోని నెల్లూరు రోడ్డు లో గల ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఇతని వయస్సు 4050 సంవత్సరాలు గా ఉంటుందని, బ్లూ కలర్ ప్యాంటు, బ్లూ మరియు పసుపు కలర్ గదులు కలిగిన షర్టు కలిగి ఉన్నాడని, ఎత్తు: సుమారు 170 సే. మీ ఉంటాడని పోలీసులు గుర్తించారు. ఇతను కొమరోలు మండలం, మార్కాపురం జిల్లా కు చెందిన వ్యక్తి గా తెలిసినదనీ. కా వున ఎవరైనా సమాచారం తెలిసిన వారు దయచేసి బద్వేల్ పోలీస్ స్టేషన్‌లో గాని లేదా ఫోన్ నంబర్: ఇన్స్పెక్టర్ సెల్ 9121100626, 9121100627 సంప్రదించాలన్నారు.

## పీలేరు పంచాయతీ వారపు, రోజువారీ సంతల ఆదాయ 44 లక్షలు సరే., మరి వసతులు ఏవి..

ప్రశ్నించిన సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్

పీలేరు, మే 8 ప్రభాతవార్త:



పీలేరు పంచాయతీ ఈవో తమ పరిపాలనలో వారపు సంత, రోజువారి సంత, జంతు వధశాలలు ద్వారా 44 లక్షల ఆదాయం వచ్చిందని గొప్పలు పలికారు. ఆదాయం వచ్చినది బాగుంది అనడం సరైనదే. కానీ, ఈ ఆదాయం రైతులు, వ్యాపారస్తులు, వినియోగదారుల రక్తాన్ని జలగల్ల పిండితే వచ్చిందని ఈవో గారు గుర్తుంచుకోవాలని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ అన్నారు. వారపు సంతల్లో కనీస వసతులు కూడా కల్పించలేదు. నీరు, మూత్రశాలలు, రోడ్లు, విద్యుత్, పార్కింగ్, డ్రైనేజ్ వంటివి లేకపోవడంతో రైతులు తమ పంటలు, కూరగాయాలు, అమ్ముతూ రోజంతా ఇబ్బంది పడుతున్నారు. వ్యాపారస్తులు మాలిన్యం, ట్రాఫిక్ జామ్‌లతో సంతలో ఇబ్బందులు పడుతున్నారు . సామాన్య వినియోగదారులు కలుషిత పరిసరాల్లో షాపింగ్ చేస్తూ ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈవో గారి ఖిఆదాయ రికార్డుఖి అంటే ఇదేనా? ఇది పరిపాలనా వైఫల్యం, రాజకీయ మోసం!ఈ పరిస్థితి మారాలంటే పంచాయతీ ఈవో గారు తక్షణం:సంతల్లో కనీస వసతులు (నీరు, మూత్రశాలలు, రోడ్లు, లైటింగ్) కల్పించడంతోపాటు రైతులు వ్యాపారం తీసుకున్నందుకు షెడ్లు నిర్మించాలన్నారు వెంటనే ఈ ఓ గారు రైతులువ్యాపారుల సమస్యలు విని, 15 రోజుల్లో భర్తీ చేయాలి.ఆదాయాన్ని సంతాల అభివృద్ధికి ఖర్చు చేయాలి, గొప్పలు పలకకుండా చూపించాలి.ఈవో గారు స్పందించకపోతే, రైతులువ్యాపారులు ఈ సమస్యలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు వెళ్లి, కోర్టుల్లోకి తీసుకెళ్తాము. పీలేరు ప్రజల హక్కులు కాపాడుకోవాలంటే, ఈవో గారు చర్యలు తీసుకోవాలి.

## వడదెబ్బ గురించి అవగాహన సదస్సు

కలికిరి, మే 8, ప్రభాతవార్త:



మండలంలోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గడి సబ్ సెంటర్ 104 వాహనం నందు వడదెబ్బ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ ఎండలో వయోవృద్దులు చిన్నపిల్లలు ఎక్కువ తిరగకూడదని మరియు నీళ్ల ఎక్కువ తాగాలని మజ్జిగ నీళ్ల వాడాలని, తెల్లని దుస్తులు ధరించాలని టోపీలు వేసుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ సుధాకర్ మాట్లాడుతూ ఓఆర్ఎస్ ద్రావణం గురించి ప్రజలకు తెలిపారు. ఒక లీటరు నీటిలో కాంచి చల్లగా చేసుకొని 24 అవర్స్ లోపల తాగాలని ప్రజలకు సూచించారు. రెండు వారాల నుంచి దగ్గు గళ్లలో రక్తం పడుతున్న వెంటనే పరీక్ష చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ, భానుప్రియ ఏఎన్ఎం ధనలక్ష్మీ ఆశాస్ రెడ్డిరాణి రెడ్డి 104 సిబ్బంది సయ్యద్, ఆశా పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారిగా ఓబులేసు

ముద్దనూరు,మే08 ప్రభాతవార్త:



ఫారెస్ట్ అధికారిగా ఓబులేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్ధవటం మండలం డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ గా విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పదోన్నతిపై ఫారెస్ట్ అధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు వివరించారు. అటవీ శాఖ పరిరక్షణకు అటవీ సంపద, వన్య ప్రాణుల రక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎర్రచందనంపై ప్రత్యేక నిగా ఉంచి ఎవరైనా అక్రమ రవాణా చేస్తుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే గన్‌మెన్ భూమిని ఆక్రమించారు

### ప్రజా దర్బార్లో జగన్ రాజుకు మహిళ ఫిర్యాదు



జగన్మోహన్ రాజుకు ఫిర్యాదు చేస్తున్న బాధితురాలు

**రాజంపేట, మే 8 ప్రభాతవార్త**

వైకాపా ఎమ్మెల్యే గన్ మెన్ తమ భూమిని ఆక్రమించారంటూ ఓ పేదమహిళ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందరం గ్రామానికి చెందిన మహిళ తన భూమిని ఎమ్మెల్యే గన్ మెన్ ఆక్రమించి ఇబ్బందులు పెడుతున్నారని మొరపెట్టుకున్నారు. వెంటనే జగన్మోహన్ రాజు తాసిల్దార్ కి ఫోన్ చేసి మహిళలకు న్యాయం చేయాలని కోరారు.ప్రజాదర్బార్ లో వివిధ సమస్యల పరిష్కారానికి చమర్తి జగన్ మోహన్ రాజుకు పలువురు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని,ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భూ సమస్యలు/ వీటితోపాటు మౌలిక సదుపాయాల కల్పన, పెన్షన్స్,డ్రైనేజ్,రోడ్డు నిర్మాణం వంటి సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

## జనత వారధిలో ప్రజా వినతులు స్వీకరణ..



**కడప కార్పొరేషన్ మే 8 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల కోసం పాటుపడతామని శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం తెలిపారు. శుక్రవారం కడప బిజెపి కార్యాలయంలో జనతా వారధి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం పాల్గొని వినేతులు స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చాగలమర్రి ఓబులేసు, ప్రవీణ్ నాయుడు, లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ప్రజల నుంచి వినతులు స్వీకరించినట్లు చెప్పారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ ఆదేశాల మేరకు కడపజిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

## ఒక నెల - ఒక గ్రామంతో సమస్యల పరిష్కారం

### రాజంపేట సబ్ కలెక్టర్ భావన



**నందలూరు, మే 8 ప్రభాతవార్త :**

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి వేగవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల – ఒక గ్రామం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని భావన తెలిపారు. శుక్రవారం నందలూరు షాది ఖానాలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు విడతల్లో అధికారులు గ్రామాన్ని సందర్శిస్తూ అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారని చెప్పారు. ప్రజలు అందజేసే వినతిపత్రాల ఆధారంగా సమస్యలను శాఖల వారీగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.కార్యక్రమంలో తాసిల్దార్ శివలక్ష్మి, ఆర్ఐ సుశీల్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, ఇరిగేషన్ ఏఈ పరుశురాం, డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వీఆర్వో జగదీష్, నీటి సంఘం అధ్యక్షుడు భూసెట్టి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



**దువ్వూరు, మే 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఇడమడక, బయన పల్లె, కానగూడూరు గ్రామాల్లో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏపీఓ లక్ష్మీ నారాయణలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శ్రామికులతో మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి 10 గంటల లోపే పనులకు వెళ్లాలని, ఎక్కువగా ఎండలు ఉన్నందు వల్ల వేడిని తట్టుకునేందుకు చల్లటి ప్రదేశంలోనే పనికి వెళ్లాలని సూచించారు. అలాగే నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు చేస్తే గిట్టుబాటు కూలి పడుతుందని పేర్కొన్నారు. ప్రతి కూలి 300కు తక్కువ కాకుండా పని చేయాలని సూచించారు. శ్రామికులకు సరైన వసతులు ఉన్నాయా లేదా అని విచారించారు. అనంతరం కూలీలకు సంబంధించిన మస్టర్లను పరిశీలించారు.

## విద్యుత్ అంతరయానికి సహకరించాలి

### విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులాయప్ప

**బద్వేల్ అర్బన్ మే 08 ప్రభాతవార్త :**



బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించే విధంగా కృషి చేస్తామని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం. కులాయప్ప,టౌన్ ఏఈఈ మేరీ షర్మిల రాణి తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు శనివారం విద్యుత్ సరఫరా లో 33/ 11 కేవీ సబ్ స్టేషన్ అయినటువంటి బద్వేల్, గుంతపల్లి, వెంకటశెట్టిపల్లి, కొత్తచెరువు ఆర్టీవో ఎస్ ఎస్ పి పి కుంట మరియు గానుగ పెంట సబ్ స్టేషన్ల మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో ఉదయం 8 గంటల నుండి 1:00 వరకు అంతరాయం ఉంటుందని వారు తెలిపారు, అనంతరం విద్యుత్ ప్రజలకు, యధావిధిగా సరపర అందజేస్తామని తెలియజేశారు, కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారస్తులు ప్రజలు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని వారు కోరారు, అలాగే బద్వేల్ ప్రాంతంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు సంభవిస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు.

# వైద్య సేవల్లో అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ పాత్ర కీలకం




ప్రతిభ చూపిన విద్యార్థినికి సర్టిఫికెట్ ప్రధానం చేస్తున్న దృశ్యం

**రాజంపేట, మే 8 ప్రభాతవార్త**

వైద్య సేవల్లో అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ పాత్ర అత్యంత కీలకమని శిక్షణ హాస్పిటల్స్ ఎండి, జనరల్ సర్జన్ డాక్టర్ ఎం. శ్రీకృష్ణ పేర్కొన్నారు. అన్నమాచార్య కళాశాల ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్సెస్‌లో 2026 బ్యాచ్ విద్యార్థుల కోసం ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ ఎం. శ్రీకృష్ణ , గెస్ట్ ఆఫ్ హానర్‌గా ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు డాక్టర్ రామ్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఛాన్సలర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చాన్సలర్ ఈ. సాయిబాబా రెడ్డి, అలైడ్ హెల్త్ సైన్సెస్ ఇన్‌చార్జ్ పి. ద్వారకానాథ రెడ్డి, వైస్ చైర్మన్ సి. ఎల్లారెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ఎం. శ్రీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అలైడ్ హెల్త్ సైన్సెస్ కళాశాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ, అనస్థీషియా, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ వంటి కోర్సులకు విపరీతమైన అవసరం ఉందని తెలిపారు. వైద్య సేవల్లో అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఒక వైద్యుడు సరైన నిర్ధారణ చేయాలన్నా, శస్త్రచికిత్స నిర్వహించాలన్నా, అనస్థీషియా నిపుణులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫిజియోథెరపిస్టుల సహకారం తప్పనిసరిగా అవసరమని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.గెస్ట్ ఆఫ్ హానర్ డాక్టర్ రామ్ నిఖి చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు తమను తాము ప్రోత్సహించుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. కష్టపడే వారికే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఛాన్సలర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ అన్నమాచార్య విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అలైడ్ హెల్త్ కోర్సులకు నేటి సమాజంలో ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ఒకప్పుడు వైద్యుడిని కలవాలంటే ఎడ్లబండ్లపై ప్రయాణించాల్సిన పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, గాన కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**గోపవరం. మే 8. ప్రభాతవార్త.**





మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు వేకువజామునే స్వామివారికి జలాభిషేకం తదుపరి పంచలోహ తొడుగు అలంకరణ గణపతి పూజ, గణపతి హోమం నవగ్రహ మండప ఆరాధన, ధ్వజారోహం అంకురార్పణ, నరసింహ స్వామి హోమం, సుదర్శన హోమం పలు రకాల పూజలు నిర్వహించడం జరిగినది వేద పండితులు తంగి. సత్య నారాయణ శర్మ తెలిపారు, తదుపరి వచ్చిన తీర్థ ప్రసాదాలు అందిచి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు,వల్లేరవారి పల్లె గ్రామానికి చెందిన క్లాస్ 1 కాంట్రాక్టర్ నాగలకుంట్ల విజయభాస్కర్ రెడ్డి(వివేక్) ధర్మపత్ని శ్రీవిద్య నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు పూజా కార్యక్రమములు ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగినవి.

# హెచ్‌పివి టీకా బాలికలకు ఒక వరం





**బద్వేల్ మే 8 ప్రభాతవార్త :**

14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్‌పివి టీకా ఒక వారం లాంటిదని, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి వెంగయ్య అన్నారు. బద్వేల్ మండలం కొత్తచెరువు, రంగాపురంలో శుక్రవారం హెచ్‌పివిపై అవగాహన కార్యక్రమం, ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్, లార్వా సర్వేను నిర్వహించి, లార్వా ఉన్న నీటిని పడవేయించారు. 14 సంవత్సరాలు కలిగిన బాలికలకు హెచ్చీవీ టీకాలు వేయించాలి. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలి. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటూ, బ్యానర్లు చేతపట్టి, వైద్య సిబ్బంది పలు వీధులలో ర్యాలీని నిర్వహించి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి మాట్లాడుతూ, హెచ్‌పివి టీకా బాలికలకు సంజీవని లాగా పని చేస్తుందన్నారు. సరైన సమయంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి, మెరుగైన ఆరోగ్యం అందించేటట్లు పిల్లల తల్లిదండ్రులు చేయాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు మాట్లాడుతూ, నిల్వ ఉన్న నీరు, తడి ప్రదేశాలలో అబ్బేట్, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ ను చల్లిస్తున్నామన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్, అవసరమైన చోట మెడికల్ క్యాంపులను నిర్వహించడం ద్వారా ,ప్రజల వద్దకే వైద్యం అందుతుందన్నారు. అన్ని జబ్బులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎం దీపిక, ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.

# సహజ సిద్ద వ్యసాయంతో అధిక లాభం





**ముద్దనూరు, మే 08 ప్రభాతవార్త:**

ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికారత సంస్థ ఎగ్జిక్యూటివ్, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ఉపయోగాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పిఎండిఎస్ పద్ధతిలో సాగుచేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి పిఎండిఎస్ ద్వారా కలుగు లాభాలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలను పొందవచ్చునని ప్రతి రైతు గ్రహించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జెడిఎ. అశోక్ రెడ్డి జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ప్రవీణ్ కుమార్ అదనపు ప్రాజెక్టు మేనేజర్, వసంత కుమారి ప్రొఫెసర్, భరత్ కుమార్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి



**సిద్ధవటం,మే 8 ప్రభాతవార్త**

పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య తెలిపారు మండలంలోని,టక్కోలి గ్రామ సచివాలయ పరిధిలోని కద పాయపల్లె,టక్కోలి ఎస్సీ కాలనీలో శుక్రవారం ఫ్రైడే, డ్రైడే సందర్భంగా దోమల నివారణ కొరకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు సూచనలు అందించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటంలో మాట్లాడుతూ పూల మొక్కలు, కూలర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి బోండాలు, వంటి పదార్థాలలో నీరు నిల్వ ఉంటే లార్వా ఉత్పత్తి చెంది దోమలు విపరీతంగా పెరుగుతాయని రాత్రి వేళలో దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని విష జ్వరాలు సోకకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పి కొత్తపల్లి వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజంపేట, మే 8 ప్రభాతవార్త**

సబ్ స్టేషన్లు, విద్యుత్తు లైన్లో నిర్వహణ కోసం శనివారం రాజంపేట, నందలూరు, సుండుపల్లె, వీరబల్లె మండలాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఇ సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 08.00 నుంచి మధ్యాహ్నం 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

### హెల్మెట్ లేని

## వాహనదారులకు కౌన్సిలింగ్



**సిద్ధవటం మే 8 ప్రభాతవార్త**

వాహనాల తనిఖీల్లో భాగంగా పలు ద్విచక్ర వాహనదారులకు మండల ఎస్సై హారిక కౌన్సిలింగ్ ఇచ్చారు మండల కేంద్రమైన గ్రామ శివారులోని ఫా రెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం మండల ఎస్సై హారిక విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహదారులు వాహనాలు నడపాలని ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడుతుందని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిం చాలని ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు హెల్మెట్ వాహన పత్రా లు లేని 11 ద్విచక్ర వాహనదారుల యజమానులకు ఒక్కో వాహనానికి,185 రూ, చొప్పున ఫైన్ విధించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

### విమాన శిఖరముల

## కలాపకర్షణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం




**ప్రొద్దుటూరు, మే 8, ప్రభాత వార్త :**

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి సహకారంతో దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ వారి ఉత్తర్వులతో ఆగమ శాస్త్ర పండితుల సూచనలతో శైవాగమోక్తంగా ఆలయంలో జరుగు మహా కుంభాభిషేకం జరుగుతున్న విషయం విధితమే. కాగా ఇందులో భాగంగా నేడు శ్రీ రాజ రాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి మరియు శ్రీ అభయ వరద శ్రీ సీతారామచంద్ర స్వామి వారి6 ధ్వజ విమాన శిఖరముల కలాపకర్షణ జరుగుచున్న నేపథ్యంలో కార్యక్రమానికి ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి విచ్చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి ఆహ్వానం పలికారు. అదేవిధంగా మరి కొద్ది రోజులలో మహాకుంభాభిషేకం విషయం కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి కెవి రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని నిరసన




**బద్వేలు, మే 8, ప్రభాతవార్త**

పట్టణంలోని మైదుకూరు రోడ్డులో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, టౌన్ బ్రాంచ్ వద్ద బ్యాంకు సిబ్బంది శుక్రవారం బద్వేల్ ఎస్‌బీఐ ప్రధాన శాఖ ఆవరణలో మౌన ప్రదర్శన నిర్వహించారు. లోకల్ సెక్రటరీ సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. మెసెంజర్లు, గార్డుల నియామకాలను వెంటనే చేపట్టాలని, సిబ్బందికి ఇంటర్ సర్కిల్ ట్రాన్స్‌ఫర్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, పీఎఫ్ ట్రస్టీ నామినీని నియమించాలని కోరారు. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న ఇంటర్ సర్కిల్ ట్రాన్స్‌ఫర్లను తక్షణమే రీకమెండ్ చేయాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

## ఫ్రైడే డ్రైడే"తో దోమల నివారణ సాధ్యం




**బద్వేలు అర్బన్, మే 8, ప్రభాతవార్త**

ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ఎన్.సి. శైలజ, కె. సాయి తేజ మాట్లాడుతూ, ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా శుభ్రపరిచే చర్యలే ఫ్రైడే డ్రైడే ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచి, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని వివరించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ టి. నరసింహారెడ్డి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రజలకు దోమల లార్వా పెరిగే ప్రదేశాలను చూపిస్తూ అవగాహన కల్పించారు. నీటి ట్యాంకులకు మూతలు పెట్టడం, కూలర్లు, బకెట్లు శుభ్రం చేయడం, నిల్వ నీరు లేకుండా చూడడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు ఉదయం 10 గంటలలోపు పనులు ముగించుకుని ఇంటికి చేరుకోవాలని, ఎక్కువగా మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ తీసుకోవాలని వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్లు రామతీర్థం, జయరామిరెడ్డి, ఏఎన్ఎంలు లక్ష్మీ మ్రదేవి, జనంతరాణి, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం..



**బ్రహ్మంగారిమఠం మే 08 ప్రభాతవార్త**

మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో భాగంగా నేడు 9వతేది శనివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 10.30 గంటల వరకు 132 కేవీ మల్లెపల్లె పరిధి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మల్లేపల్లి చౌదరివారిపల్లె, బి.మఠంతోకలిపి మూడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుందని విద్యుత్ డి.ఈ.ఈ. కుళాయప్ప, మఠం విద్యుత్ ఏ.ఈ.ఈ. రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ శాఖల విద్యుత్ వినియోగదారు లందరూ విద్యుత్తు అంతరాయా నికి సహకరించగలరని వారు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాల అంతరాయం

**నందలూరు మే 8 ప్రభాతవార్త :**

రెండవ శనివారం కారణంగా నేడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఇన్చార్జి ఏఇ ఏకాంబరం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందలూరు, నాగిరెడ్డి పల్లె, అరవపల్లె, పాటూరు పరిధిలోని పాటూరు, కుమ్మరపల్లె, ఎర్రి పాపయ్యగారి పల్లె, నల్ల తిమ్మయ్య గారి పల్లె పరిధిలో ఎన్ టి పల్లె, లేబాక మొదలగు చుట్టు ప్రక్కల గ్రామాలకు, చెన్నయ్య గారి పల్లె పరిధిలో చెన్నయ్య గారి పల్లె, చింతకాయల పల్లె పరిధిలో చింతకాయలపల్లె, పొత్తపి, కుంపినిపురం విద్యుత్ అంతరాయం ఉంటుంది అని అన్నారు.పైన చెప్పబడిన సబ్ స్టేషన్ లకు సంబందించిన లైన్ల లో కొమ్మలు తొలగించడం, ఏపీ స్విచేస్, సబ్ స్టేషన్లలో లో కొన్ని మరమ్మతులు చేయడం కోసం విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.